మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 95 మంగళవారం, జనవరి28 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## ప్రజాప్రతినిధి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

-నూతన సంవత్సర మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మిర్యాలగూడెం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

-అతి కొద్ది సమయంలోనే ప్రజల మన్నులను పొందడం అభినందనీయం

-ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం

-ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది

-జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి

-ప్రజలకు ప్రభుత్వాలకు వారదుల

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలిక్కితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకున్న మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక

-మరెన్నో విజయాలు చేకూరాలనకోరుకుంటున్నాను



మన ప్రజాప్రతినిధి//మిర్యాలగూడెం:ఎమ్మెల్యే మాట్లాడుతూమన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ యాజమాన్యానికి ప్రేక్షకులకు రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు తదనంతరం అతి కొద్ది సమయంలోనే ప్రజల మన్నులను పొందడం అభినందనీయమన్నారు నిరంతరం ప్రజా సమస్యలపై వార్తలు రాస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారని ఆయన అన్నారు ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో పత్రికల ప్రాముఖ్యత చాలా అవసరం ఉందని తెలిపారు ఇంకా మంచి వ్యాసలతో ఎలక్ట్రానిక్ మీడియా మరియు పత్రిక మునుముందు ప్రజలను చైతన్యపరిచే వార్తలు ప్రజల ముందుకు తీసుకువచ్చేలా ఉండాలని అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడములో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సము కోచంగా వార్తలు రాయాలన్నారు పత్రిక రంగంలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రిపోర్టర్ సైదులు మరియు పలు ఛానల్ రిపోర్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి




సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:ఈనెల 31వ తేదీన ఇల్లందు పట్టణంలో జరుగు ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభను సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా నాయకులు పి ఎస్ సి డబ్ల్యూ యు రాష్ట్ర నాయకులు అమర్లపుడి శరత్ పిలుపునిచ్చారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా కార్మిక సమస్యల పైన ఆందోళన నిర్వహించిందని, చాలీచాలని వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు లేక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలు కాంట్రాక్ట్ కార్మికులకు బతుకులు కొట్టు మిట్టాడుతూనే ఉన్న పరిస్థితి ఉన్నదని, గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసా వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్నా అయినప్పటికీ వేతనాలు పెంచలేదని వారు అన్నారు. సింగరేణి లాభాలలో వాటా 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులైన సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఇవ్వలేదని, సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవోను అమలు చేయడం లేదని, సింగరేణిలో 30 సంవత్సరాలకు పైగా సింగరేణి వే బ్రిడ్జిల వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్, కోల్ ట్రాన్స్పోర్ట్, నర్సరీ,సూలాబ్ లాంటి ఎన్నో విభాగల కాంటాక్ట్ కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించటం లేదని వారు అన్నారు. ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యం రూపొందించుకునే లక్ష్యంతో జనవరి 31న ఇల్లందులో జరుగు రాష్ట్ర రెండవ మహాసభ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగరాజు, దిలీప్,చందు వెంకటేష్, రవి సురేషు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం లంచం లంచం



### -ఏసీబీ ట్రాప్ లో వార్డ్ ఆఫీసర్ నల్లంటి వినోద్ ,రేషన్ కార్డు- ఇందిరమ్మ ఇంటికి 2500 లంచం

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: ఏసీబీ వలలో మున్సిపాలిటీ 23వ వార్డ్ ఆఫీసర్ నల్లంటి వినోద్ 2500 రూపాయల తీసుకుంటుండగా పట్టుబడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఏసిపి డిఎస్పి వై.రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఆఫీసర్ గా పని చేస్తున్న నల్లంటి వినోద్ అదే వార్డుకు చెందిన బాధితురాలు దగ్గర ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు మంజూరు చేస్తానని 3 వేల రూపాయల లంచం ఈనెల 24వ తారీఖున డిమాండ్ చేశాడు. అయితే ఆమె 2500 రూపాయలకు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. సోమవారం వార్డ్ ఆఫీసర్ కు ఫోన్ చేసి డబ్బులు ఎక్కడ ఇవ్వాలని వివరణ కోరగా వేంసూర్ రోడ్ లోని డిసిసిబి బ్యాంకు వద్ద భారత్ జ్యూస్ స్టాల్ దగ్గరికి రమ్మని చెప్పగా, ఆమె ఏసీబీ ని ఆశ్రయించింది. 2500 రూపాయలు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. విచారణ అనంతరం వరంగల్ కోర్టులో హాజరపరిస్తాము అన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు లంచాలకు పాల్పడితే 1064 లేదా ఏసీబీ డిఎస్పి సెల్ నెంబర్ 91543 88981 ను సంప్రదించాలని కోరారు. బాధితుల విషయాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## ఔట్సోర్సింగ్ అసోసియేషన్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ అసోసియేషన్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ను ఈరోజు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఐఏఎస్ గారు , మరియు అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్( ఏ ఓ) రెహమాన్ సార్ల చేతుల మీదు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ పొన్నమల్ల





యాదగిరి మరియు ఔట్సోర్సింగ్ స్టేట్ జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, స్టేట్ జేఏసీ కన్వీనర్ శనిగరం రేణుక , జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు, డివిజన్ ప్రెసిడెంట్ పోతుల నరసింహులు, కపిల్ రామచంద్రం ,రాజేష్, ప్రకాష్ సంతోష్, శ్రీనివాస్ ,సాయి ,నవీన్ కేశవ్, బాల్రాజ్ , మధు, అశోక్ రజిత, సునీత, దుబ్బాక సునీత పృధ్వి ,ఎండి సాదిక్, తిరుపతి మరియు వివిధ శాఖకు సంబంధించిన ఉద్యోగులందరూ పాల్గొనడం జరిగింది.

# పుల్లూరు బండ జాతర కు ఆహ్వాన పత్రిక

**-సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ కి పుల్లూరు బండ జాతర ఆహ్వాన పత్రిక ను అందచేసిన ఆలయ కమిటీ సభ్యులు**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఈ నెల 28,29,30,31,తేదీలలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర మహోత్సవం ఆహ్వాన శుభ పత్రిక ను క్యాంపు కార్యాలయం లో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ని ముఖ్య అతిథి గా వచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని ఆహ్వానించిన పుల్లూరు దేవస్థాన కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య గౌడ్, ఆలయ పూజారి రంగచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పెండ్యాల దేవి రెడ్డి, ఒగ్గు యాదయ్య, గొడుగు రవి, ఎర్వ రాములు, కర్రే కిష్టయ్య, యూత్ మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, తదితరులు ఆహ్వాన పత్రిక ను అంద చేశారు, ఈ సందర్భంగా హరికృష్ణ గారు మాట్లాడు తూ భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని భక్తులకు, పరిశుద్ధ తాగునీటిని ఎల్లపుడు అందుబాటులో ఉంచాలని 24 గంటలు విద్యుత్ సరఫరా , వైద్య సిబ్బంది, పోలీస్ భద్రత, భక్తుల కు అసౌకర్యం కలగకుండా అప్రమత్తం గా ఉండాలని సూచించారు, పుల్లూరు దేవాలయ అభివృద్ధి కి ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి శ్రీ గౌ కొండా



సురేఖ గారితో తో మాట్లాడి నిధులు మంజూరు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు, అదే విధంగా జాతర నిమిత్తం ప్రత్యేక బస్సు ఏర్పాటు గురించి కూడా చొరవ తీసుకుంటామని అన్నారుఈ కార్యక్రమం లొ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, మహిపాల్ రెడ్డి రాములు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ

**-ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్**



మనప్రజాప్రతినిధి/మానకొండూర్:రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి, కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా మండలం లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు తీర్మానాల రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహ సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్:-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి పదవ తరగతి విద్యార్థినులకు అన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. బాలికలు విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు.అంతేకాకుండా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థినులకు విద్యాబోధన చేసి సమర్థత,



ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి: -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి ఈనెల 31న వరంగల్ లోని హంటర్ రోడ్డులో సంతోషిమాత దేవాలయ వద్దగల సిమెంట్ అండ్ ఐరన్ సిండికేట్ వారి కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు అట్టి సమావేశాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ..... బీసీ కులాల్లో అత్యంత వెలుగుబడిన కులమైన రజకులను ప్రభుత్వం చేయూత అందించి ఆదుకోవాలని, ఎస్సీ కులాలకు ఇచ్చే అన్ని రకాల రిజర్వేషన్లు రజకులకు కూడా వర్తింపజేయాలని, అన్ని జిల్లా కేంద్రాలలోరజకుల సంక్షేమ భవన్ లు నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణలలో ఏ ఏ కులాల సంఖ్య ఎంత అని తేల్చి ఆయా నిష్పత్తుల ప్రకారం స్థానిక సంస్థలలో విద్యా వైద్య రంగాలలో ఉపాధి ఉద్యోగాలలో అంతే దామాషా క్రమంలో రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా చిలకల రాజు శ్రీను, బీసీ విద్యార్థి సమాఖ్య జిల్లా నాయకులు కొమర్రాజు వెంకట్, రెడ్డిపల్లి నాగరాజు, రెడ్డిపల్లి బిక్షం, ఎడెల్లి కాశయ్య చిలక రాజు అచ్చయ్య, అక్కినపల్లి అంజయ్య పాల్గొన్నారు

# గణతంత్ర అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం



నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులగా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులు, తహసీల్దార్ సురిగి సైదులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల్ల నర్సయ్య హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సోమవారం ఘనంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావానికి నిదర్శమనమే ఈ అవార్డు అని కలెక్టర్ నుండి అవార్డు పొందండం పట్ల హర్షం వ్యక్తపరిచారు

ఈ కార్యక్రమం లో ఎన్ ఆర్ఐ ఒంటెద్దు పిచ్చిరెడ్డి, సామజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున,హేమ్లా నాయక్, మాలిగిరెడ్డి రాంరెడ్డి, దిప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం




నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ సేవా అవార్డు పొందిన మండల రెవెన్యూ అధికారి సురిగి సైదులు, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసయ్య, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్ మద్దిమడుగు సైదులు లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డు అనేది గొప్ప ఉత్తేజాన్నిస్తుందని ఈ ఉత్తేజం తోటి మరింత సేవా దృక్పథంతోటి ముందుకు వెళ్లాలని ఇంకా రాష్ట్రస్థాయిలో కూడా అవార్డులు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలోక్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి కోశాధికారి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు డిస్టిక్ చైర్పర్సన్ మధు, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి రాచకొండ అంజయ్య గుండా సత్యనారాయణ,సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథ్,నాగేశ్వరరావు, లక్ష్మారెడ్డి, కొణతం ఆదిరెడ్డి, చిలక రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:నేరేడుచర్ల మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. సామాజిక న్యాయ పోరాట యోధుడు మహాజన నేత గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఒకనాడు ఏబిసిడి వర్గీకరణ సాధించి రేపు సాధించబోయే శ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ గౌరవ పురస్కారం రావడం జాతి చేసుకున్న గొప్ప పుణ్యం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ కొని ఆడారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు మాజీ కౌన్సిలర్ గడపంగ నాగయ్య అమరారపు భరత్ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు వడ్లమూడి ఉపేందర్ దూరపల్లి వెంకటేశ్వర్లు మంద నాగయ్య ఒగ్గు వీరబాబు మిడతపల్లి శీను రాపోలు పాల్వాయి ఉదయ్ గోపి అబ్రహం ఇరుగు రవి కోట లక్ష్మయ్య నగరికంటి రామకృష్ణ రాపో వెంకన్న నందిపాటి హిందూజ ఇంజమూరి నాగేష్ ఇంజమూరి వెంకన్న పోతుగంటి మధు రాపోల్ నవీన్ జిలకర రామస్వామి లలిలి పెల్లి నాగార్జున సైదులు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఊటుకూరు సైదులు నరేష్ పాల్గొనడం జరిగింది.

# కౌన్సిల్ జయప్రదం చేయండి




ఖమ్మం మన ప్రజాప్రతినిధి :-పి డి ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి. నామాల ఆజాద్, పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఖమ్మంలో 4,5తేదీలలో జరిగే జనరల్ కౌన్సిల్ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు.విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలోని రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్, డివిజన్ కార్యదర్శి పృద్వి నగర కార్యదర్శి యశ్వంత్, నాయకులు వినయ్, సాదిక్, సందీప్, నాసిర్, అశోక్,ప్రణయ్, ప్రసాద్,స్టాలిన్, మణికంఠ, వెంకటేష్, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నగర్ లో సమస్యలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: -కెసిఆర్ నగర్ కాలనీ సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్ కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ఉదయం కెసిఆర్ నగర్ కాలనీలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటన్నిటినీ త్వరగా దిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, నాయకులు మాట్లా శ్రీనివాస్, రాజు యాదవ్, నాయకం భాస్కర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:తన తల్లి తండ్రుల జ్ఞాపకార్థం పుట్టినఊరులో ప్రజలకు తనకు తోచిన సహాయం, సేవ చెయ్యాలనే మంచిసంకల్పం తో తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ వెలికట్ట గ్రామంలో వైద్య శిభిరన్ని ఏర్పాటు చేసాడు యువ నాయకుడు, పాక్స్ డైరెక్టర్ బూరుగుల సురేందర్ రావు. వెలికట్ట గ్రామ పంచాయతీ వద్ద ఆద్య కంటి హాస్పిటల్ అదితి హాస్పిటల్ ప్రజ్ఞాపూర్ వారి సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిగ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి. మందులను అందించారు. ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాల నుండి మా తల్లి బూరుగుల మల్లవ్వ, తండ్రి యాదవ్ రావు సర్పంచ్ గా ఎంపీటీసీగా ఉమ్మడి వెంకట గ్రామానికి సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు, వారి ఆశయ సాధన కోసం నేను నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా సహాయం సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానన్నారు. అడగగానే మన వెలికట్ట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించి, వైద్య సేవలు అందించిన ఆద్య హాస్పిటల్ డాక్టర్ మాదవి కి, ఆదితి హాస్పిటల్ డాక్టర్ నగేష్ గౌడ్ తో పాటు వైద్య సిబ్బంది కళ్యాణ్ , సాయితేజ లకు శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెరుగు తిరుపతి, బూరుగుల నరేందర్ రావు, దోమ్మట మహేష్, మేర్గు ప్రభాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో పని చేయాలి




మన ప్రజాప్రతినిధి//సిద్దిపేట:-డిఐఈఓ రవీందర్ రెడ్డి ,విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు అకాడమిక్ మానిటరింగ్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి డిఐఈఓ, రవీందర్ రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో జిల్లాలో ఇటీవల నియామకమైన అకడమిక్ మానిటరింగ్ అధికారులతో సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణతాన్ని పెంచేందుకు ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. మానిటరింగ్ అధికారులు నంట శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, పద్మలతలను ఆయన అభినందించారు. వారికి కేటాయించిన కళాశాలకు సంబంధించిన ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు అడిగే సమాచారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో చేపట్టే కార్యక్రమాల అమల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**-రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి**
**-దుద్దెడ టోల్ ప్లాజా సెక్యూరిటీ గార్డ్**
**-రాంపల్లి గ్రామానికి చెందిన నరేందర్**

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:ఎదురెదురుగా టాటా ఏసీ వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం దుద్దెడ టోల్ ప్లాజా లో సెక్యూరిటీ గార్డు గా పనిచేస్తూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఉండేవాడు ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం రాంపల్లి గ్రామంలో జరిగింది. త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం రాంపల్లి గ్రామానికి చెందిన నరేందర్ (40)బైక్ పై రాంపల్లి గ్రామం నుంచి సిద్దిపేటకు వస్తుండగా, అదే సమయంలో సిద్దిపేట నుంచి రాంపల్లి వైపు వస్తున్న టాటా ఏసీ వాహనం ఎదురెదురుగా వాహనాలు ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైన నరేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబీకులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వీడ్కోలు సన్మాన సభ






**-జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ**
**-శాలువాతో సన్మానం చేసి అభినందించిన కమిషనర్ డాకు నాయక్**
**-మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా**

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సన్మాన సభ నిర్వహించిన కమిషనర్ డాకు నాయక్.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ పాలకవర్గాన్ని కమిషనర్ డాకు నాయక్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా మేయర్ శాంతి డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు.సేవా దృక్పథం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని,మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మీ డివిజన్లో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధి సహకరించాలన్నారు.

# వీడ్కోలు సమావేశం





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర దమ్మాయిగూడ: -దమ్మాయిగూడ పురపాలక సంఘ పాలకవర్గ సభ్యుల వీడ్కోలు సమావేశం -శాలువాతో సన్మానం చేసి అభినందించిన కమిషనర్ నాగమణి మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ పురపాలక సంఘ కార్యాలయ పాలక వర్గ సభ్యుల పదవి కాలం విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా. వారికి దమ్మాయిగూడలోని తిరుమల గార్డెన్ లో మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి ఆధ్వర్యంలో వీడికోలు సన్మాన సభ కార్యక్రమము నిర్వహించబడినది.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి , డి.ఈ.ఈ ఎస్ బాల మురళి , మేనేజర్ ఏ.వెంకటేశం, చైర్ పర్సన్ శ్రీమతి వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత,కొత్త హేమలత ,మంగళ్ పూరి వెంకటేష్ ,కొత్త సురేఖ ,వరగంటి వెంకటేష్ , సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ ,పాండాల అనురాధ , వసుపతి రమేష్ గౌడ్ ,మాదిరెడ్డి నరసింహరెడ్డి, మోర మౌనిక,రామారం శ్రీహరి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,వహిదా బేగం ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు ,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి :వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 42 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారించాలని ఆయన ఆదేశించారు.అందులో రెవిన్యూ శాఖ 19, హౌసింగ్ 5, వ్యవసాయ శాఖ 4,జిల్లా



గ్రామీణాభివృద్ధి శాఖ 3, మున్సిపాలిటీ 2, మెప్మా,పశు సంవర్ధ శాఖ, సర్వే ల్యాండ్ , పంచాయితీ శాఖ,వైద్య శాఖ,జిల్లా వెనకబడిన తరగతులు శాఖ,రవాణా శాఖ,చేనేత మరియు జౌళి శాఖ ,ఇరిగేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి శోభ రాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఫోటో రైటప్ : అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్.